తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కేటీఆర్, చిత్రంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు మహమూద్ అలీ, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, అనిల్ జాదవ్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, మెతుకు ఆనంద్

ప్రధాని మాట్లాడరేం?

రేవంత్ సర్కార్ కుంభకోణాలపై

మొదటిపేజీ తరువాయి...

అయిపోయింది. ఆ తర్వాత ఎలాంటి విచారణ లేదు. మళ్లీ సంవత్సరానికి మేల్కొన్న మోదీ నిన్న మాట్లాడిండు. హెచ్‌సీయూ భూముల్లో అర్ధరాత్రి బుల్డోజర్లను పంపి కాంగ్రెస్ ప్రభుత్వం ఆగమాగం చేస్తున్నదని హరియాణాలో ప్రవచనాలు చెప్పిండు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అరాచకాలను నిజంగానే ఆపాలని మోదీ అనుకుంటే కేంద్ర సాధికార కమిటీ నివేదిక ఆధారంగా భారత ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? ఎందుకు విచారణకు ఆదేశించడం లేదు?' అని నిలదీశారు. 'లిప్ సింపతీ కాదు మోదీజీ.. చిత్తశుద్ధి ఉంటే హెచ్‌సీయూ భూ కుంభకోణంపై విచారణకు ఆదేశించండి' అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున అన్ని దర్యాప్తు సంస్థలకు ఉత్తరాలు కూడా రాశామని, బీజేపీ ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోతే అది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని భావించాల్సి వస్తుందని చెప్పారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో గురువారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు మహమూద్ అలీ, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, అనిల్ జాదవ్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, మెతుకు ఆనంద్‌తో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

ఆదపలో వస్తానన్న రాహుల్ పత్తా లేడు

హెచ్‌సీయూ విద్యార్థులకు ఏదైనా ఆపద ఎదురైతే వెంటనే వస్తానన్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పత్తా లేకుండా పోయాడని కేటీఆర్ విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నప్పుడు హెచ్‌సీయూకు వచ్చిన రాహుల్‌గాంధీ ఇక్కడి విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తాను అండగా నిలబడతానని చెప్పారని గుర్తుచేశారు. ఢిల్లీకి రేవంత్‌రెడ్డి పంపుతున్న నోట్ల కట్టాలతోనే రాహుల్‌గాంధీ నోరు మెదపడం లేదని మండిపడ్డారు.

మరి బీజేపీకి ఏం అడ్డమొచ్చింది?

'హెచ్‌సీయూ వ్యవహారంలో మూటలు అందుతున్నయి కాబట్టి రాహుల్ మాట్లాడటం లేదు.. మరి బీజేపీకి ఏం అడ్డం వస్తున్నది? మోదీ ఎందుకు మాట్లాడటం లేదు?.. బీజేపీ స్టూడెంట్ యూనియన్ ఏబీవీపీతోపాటు బీజేపీ ఎమ్మెల్యేలు కూడా ఆందోళన చేసినా రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడేందుకు మోదీ ఎందుకు ఆరాటపడుతున్నారు?' అని కేటీఆర్ ప్రశ్నించారు. 'ఏఐ జనరేటెడ్ వీడియోలంటూ ప్రభుత్వం మూర్ఖపు వాదన చేసింది. కానీ, నిన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయి.. అవి ఏఐ వీడియోలు కాదు, జంతువుల అర్తనాదాలను మేం విన్నామని స్పష్టం చేశారు. రీట్వీట్లు చేసినా రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెట్టింది. కుక్కల దాడిలో జింకలు చచ్చిపోయిన విజువల్స్ చూసి కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు అక్కడ వన్యప్రాణులు లేవు.. గుంటనక్కలే ఉన్నయని చెప్పడం వాళ్ల మూర్ఖత్వానికి నిదర్శనం' అని కేటీఆర్ మండిపడ్డారు.

ఈ పాపంలో మోదీకి వాటా ఉందనుకుంటం..

ఆర్థిక దోపిడీ, పర్యావరణ విధ్వంసంపై ప్రధాన మంత్రి స్పందించాలని, లేకుంటే ఈ పాపంలో మోదీకి కూడా వాటా ఉన్నదని అనుకోవాల్సి ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. 'కేంద్ర ప్రభుత్వ స్పందన కోసం కొద్ది రోజులు ఓపికగా ఎదురు చూస్తం. ఏప్రిల్ 27 తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల బృందం తెలంగాణకు వస్తుంది. ఆ తర్వాత ఎలాంటి అరాచకాలకైనా పాల్పడతాయి. తన రాజకీయ ప్రత్యర్థులపై ఈడీ కేసులు పెడితే కాంగ్రెస్ స్వాగతిస్తుంది. తనదాకా వస్తే మాత్రం ఈడీ మీద ఆరోపణలు చేస్తుంది. ఇదేం రాజకీయం?' అని కేటీఆర్ నిలదీశారు.

వృద్ధున్ని కూడా జైల్లో వేసిన పిరికోడు

'తెలంగాణ పోలీసులు రేవంత్ ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తూ ఎక్స్‌ట్రాలు చేస్తే న్యాయవ్యవస్థ ద్వారా ఎదుర్కొంటం. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధ రైతును కూడా జైల్లో పెట్టించిన పిరికోడు రేవంత్‌రెడ్డి. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉన్నది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి' అని కేటీఆర్ సూచించారు.

ఆద్యురాలు ఇందిరాగాంధే

దేశంలో ఫిరాయింపుల సంస్కృతిని తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని కేటీఆర్ విమర్శించారు. 'ఈ దేశంలో ఆయారామ్ గయారాం ఫిరాయింపుల సంస్కృతిని తెచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్‌తో కలిసి మేం పోటీ చేసినం. 26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో 10 మందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకున్నది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ గుంజుకున్నది' అని మండిపడ్డారు.

20 ఏండ్ల వరకు కాంగ్రెస్‌కు ఓటెయ్యరు

'ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే కర్మ మాకు లేదు. ఈ ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన, ఎజెండా మాకు లేవు. ప్రజలకు కోపం వస్తే బంగ్లాదేశ్‌లో లాగా వాళ్లే రోడ్డెక్కి ప్రభుత్వాన్ని తొక్కుతారు. పెద్ద పెద్ద నియంతలే కొట్టుకుపోయారు.. రేవంత్‌రెడ్డి ఎంత? దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పింది అక్షర సత్యం. ప్రజలు మా దగ్గరకు కూడా వచ్చి ప్రభుత్వాన్ని కూల్చేయాలని చెప్తున్నరు. కానీ ఈ ఐదేండ్లు రేవంత్‌రెడ్డే అధికారంలో ఉండాలి. అప్పుడే ఇంకో 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలంటే భయపడుతరు. ఇంతకంటే పెద్ద పెద్ద నియంతలనే ప్రజలు మట్టిలో కలిపారు' అని కేటీఆర్ పేర్కొన్నారు.

> దేశంలో ఫిరాయింపుల సంస్కృతిని తెచ్చిందే ఇందిరాగాంధీ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన గాని, ఆ ఎజెండా గాని మాకు ఎంత మాత్రం లేవు. రేవంత్‌రెడ్డి చేస్తున్న పిచ్చి పనులతో ప్రజల్లోనే తిరుగుబాటు వస్తది. రేవంత్ ప్రైవేట్ సైన్యంలా, రేవంత్ ముఠాలా పనిచేస్తున్న కొంతమంది పోలీసు అధికారులు ఊచలు లెక్కించాల్సి వస్తది.
> -కేటీఆర్

సుప్రీం కోర్టు తీర్పు గుణపాఠం

'అధికారం ఉన్నదన్న అహంకారంతో ఎవరైనా విర్రవీగుతూ నియంతలం, చక్రవర్తులం, రారాజులం అని ఏ రాజకీయ నాయకుడైనా భావిస్తే ప్రజాస్వామ్యంలో వారికి గుణపాఠం తప్పదు.. బుధవారంనాటి సుప్రీంకోర్టు తీర్పు ఒక చెంపపెట్టు' అని కేటీఆర్ స్పష్టంచేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ గవాయి ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు విన్న తర్వాత ఈ దేశంలో సగటు పౌరుడికి న్యాయ వ్యవస్థపై మరింత గౌరవం పెరిగిందని చెప్పారు. 'హెచ్‌సీయూలోని 100 ఎకరాలను ఎప్పుడు పునరుద్ధరిస్తారు? ఎట్లా పునరుద్ధరిస్తారో స్పష్టమైన రోడ్డు మ్యాప్‌తో రాకుంటే అదే స్థలంలో తాత్కాలిక జైలు ఏర్పాటు చేసి అధికారులను జైలుకు పంపుతామని సుప్రీంకోర్టు చెప్పడం ఇంతకుముందెన్నడూ జరగలేదు. ఆత్మాభిమానం, పౌరుషం ఉన్న ముఖ్యమంత్రి అయితే ఈపాటికి రాజీనామా చేసేవాడు. కానీ అక్కడ ఉన్నది రేవంత్‌రెడ్డి. ఆయనకు ఆత్మాభిమానం, పౌరుషం ఏమీలేవు. ఎన్ని విమర్శలు వచ్చినా అన్నింటినీ దులుపుకొని పోతున్నాడు' అని ఎద్దేవాచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు హెచ్‌సీయూ విద్యార్థులు, ప్రొఫెసర్ల విజయమని, పర్యావరణ ప్రేమికుల విజయంమని అభివర్ణించారు. 'రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిన పర్యావరణ విధ్వంసం మీద వివిధ దేశాల్లో ఉండి స్పందించిన ప్రతి ఒక్కరికీ, వారికి మద్దతుగా నిలబడ్డ వారందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు.. సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్ తరపున ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు. క్షేత్రస్థాయిలో పర్యటించి అందర్నీ కలిసి వాస్తవాలను సుప్రీంకోర్టుకు నివేదించిన సీఈసీకి మా ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

> హెచ్‌సీయూ భూముల్లో అర్ధరాత్రి బుల్డోజర్లను పంపి కాంగ్రెస్ ప్రభుత్వం ఆగమాగం చేసిందని ప్రవచనాలు చెప్పిన ప్రధాని మోదీ.. రాజ్యాంగాన్ని, చట్టాలను అపహాస్యం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడేందుకు ఎందుకు ఆరాటపడుతున్నరు? సాను భూతి కాదు మోదీజీ.. చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో లేదా కేంద్ర సంస్థలతో రేవంత్ ప్రభుత్వ అక్రమాలపై విచారణ జరిపించాలి.
> -కేటీఆర్

దగ్గరికి మా పార్టీ ప్రతినిధులం వెళ్తం. హెచ్‌సీయూ వ్యవహారంలో ఆధారాలను అందిస్తం. అప్పుడు కూడా స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో బీజేపీని ఎండగడుతం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడుతున్నది బీజేపీయేనని ప్రజలకు చెప్తం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

ప్రపంచంలో చెరువులను ఎవరూ తాకట్టు పెట్టరు..

సీఎం రేవంత్‌రెడ్డి లాంటివాళ్లు తప్ప చెరువును ఎవరూ తాకట్టు పెట్టరని, చివరికి రేవంత్ సర్కారు జల వనరును కూడా తాకట్టు పెట్టిందని కేటీఆర్ మండిపడ్డారు. హెచ్‌సీయూలో వేలాది చెట్లను నరికేశారని, అక్కడి జంతువులకు నిలువ నీడ లేకుండా చేశారని, ఆ భూముల్లో బడా ఆర్థిక మోసం జరిగిందని కేంద్ర సాధికార కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం, టీజీఐఐసీ ఉద్దేశాల మీద తమకు తీవ్ర అనుమానాలు ఉన్నాయని సీఈసీ తన నివేదికలో స్పష్టంచేసిందని పేర్కొన్నారు. '1974, 1981, 2006 పర్యావరణ చట్టాలను తుంగలో తొక్కుతూ టీజీఐఐసీ ఉద్దేశపూర్వకంగానే అక్కడి చెట్లను నరికి వేసింది. ఎన్నో డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాత ఆ 400 ఎకరాల భూమి సెంట్రల్ యూనివర్సిటీకి చెందినదే అని సీఈసీ తేల్చింది. ఆ భూమికి హెచ్‌సీయూ లీగల్ ఓనర్ అని నివేదికలో పొందుపరిచింది. ప్రభుత్వ దుందుడుకు చర్యలతో రాష్ట్ర సంపద, ప్రజల డబ్బులు ప్రమాదంలో పడ్డాయని కమిటీ హెచ్చరించింది. ఆ భూముల్లో ఉన్న చెరువులను కూడా ప్రభుత్వం తాకట్టు పెట్టింది. చెరువును కూడా తాకట్టు పెట్టే ప్రభుత్వం ప్రపంచంలో ఒక్క రేవంత్‌రెడ్డిదే' అని విమర్శించారు.

బీఆర్ఎస్ వాదన నిజమని తేల్చిన సీఈసీ

హెచ్‌సీయూ భూముల తనఖా విషయంలో బడా ఆర్థిక మోసం జరిగిందని సుప్రీంకోర్టు నియమించిన సాధికార కమిటీ కూడా నివేదిక ఇచ్చిందని కేటీఆర్ చెప్పారు. ఈ సందర్భంగా సీఈసీ ఇచ్చిన నివేదికలోని కొన్ని కీలక అంశాలను కేటీఆర్ ప్రస్తావించారు. ప్రతిపక్ష పార్టీగా తాము చేసిన ఆరోపణలకు బలం చేకూరేలా సీఈసీ సుప్రీంకోర్టుకు చాలా స్పష్టంగా నివేదిక ఇచ్చిందని చెప్పారు. ఆ 400 ఎకరాలు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన స్థలమే అని సాధికార కమిటీ తేల్చి చెప్పిందని పేర్కొన్నారు. భూయాజమాన్య హక్కులు తేలేదాకా తనఖా, లీజుతోపాటు అక్కడ కట్టడాలు నిర్మించడాన్ని తక్షణమే ఆపేలా సుప్రీంకోర్టు చొరవ తీసుకోవాలని సీఈసీ స్పష్టంచేసిందని చెప్పారు. ఇక్కడ జరిగిన ఆర్థికపరమైన అవకతవకలు, ఉద్దేశపూర్వకమైన అరాచకత్వాన్ని దృష్టిలో పెట్టుకొని స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణకు ఆదేశించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించిందని తెలిపారు. 'ఆర్బీఐ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్, సీబీఐ, సీవీసీ జోక్యం చేసుకోవాలని కొన్ని రోజుల క్రితం నేను విజ్ఞప్తి చేశాను. మా వాదన నిజమే అని సెంట్రల్ ఎంపవర్ కమిటీ నివేదికతో స్పష్టమైంది' అని కేటీఆర్ వివరించారు.

కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే

కాంగ్రెస్, బీజేపీ దొందూదొందేనని కేటీఆర్ ఎద్దేవాచేశారు. సోనియా, రాహుల్‌పై నమోదైన ఈడీ కేసుపై మీడియా ప్రశ్నించగా కేటీఆర్ సమాధానమిచ్చారు. 'కాంగ్రెస్ హయాంలో సీబీఐ కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అనేవారు. ఈడీని తీసుకొచ్చింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఆనాడు సీబీఐని కాంగ్రెస్ దుర్వినియోగం చేస్తే ఈనాడు ఈడీని బీజేపీ విచ్చలవిడిగా వాడుతున్నది. ఈ రెండు ఢిల్లీ పార్టీలు వాళ్ల రాజకీయ ప్రయోజనాల కోసం ఎలాంటి అరాచకాలకైనా పాల్పడతాయి. తన రాజకీయ ప్రత్యర్థులపై ఈడీ కేసులు పెడితే కాంగ్రెస్ స్వాగతిస్తుంది. తనదాకా వస్తే మాత్రం ఈడీ మీద ఆరోపణలు చేస్తుంది. ఇదేం రాజకీయం?' అని కేటీఆర్ నిలదీశారు.

బ్యాంకులను మోసం చేయడం నేరం కాదా?

తనది కాని భూమిని టీజీఐఐసీ తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తీసుకోవడం తప్పు కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. 'యాజమాన్య హక్కులు లేకుండా ఆర్థిక సంస్థలను, బ్యాంకులను మోసం చేయడం నేరం కాదా? ఆర్థిక సంస్థలను మోసం చేసిన ముఖ్యమంత్రిని, టీజీఐఐసీని విచారించకపోతే మోదీది తప్పు కాదా? సీఈసీ నివేదిక ఇంత స్పష్టంగా ఉన్న తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఇందులో కూడా వారికి వాటా ఉన్నదని అనుకోవడం తప్పవుతుందా? హడావుడిగా కుట్రపూరితంగా లోను తీసుకోవడానికి ఒక బ్రోకర్ సంస్థకు రూ.170 కోట్లు చెల్లించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం కాదా? మార్కెట్ రేటు కంటే మూడు శాతం ఎక్కువగా 9.5 శాతం వడ్డీ రేటుకు లోన్ తీసుకొచ్చి బ్రోకర్ సంస్థకు అనుచిత ఆర్థిక లబ్ధి చేకూర్చడంపై విచారణ జరపాల్సిన అవసరం లేదా? ఇందులో మోదీ ప్రభుత్వానికి బాధ్యత లేదా? అన్ని రకాల నిబంధనలను తుంగలో తొక్కి పర్యావరణ హననానికి పాల్పడి భారీ అవినీతికి పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై వెంటనే కేంద్ర సంస్థలు విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నం. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ నెలాఖరు వరకు స్పందించి సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో లేదంటే కేంద్ర సంస్థలతో విచారణ జరపాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

అధికారులు బలిపశువులు కావొద్దు

మూటల వేట కోసం రేవంత్‌రెడ్డి చేస్తున్న అక్రమాల్లో అధికారులు బలి పశువులు అవుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ ఐఏఎస్, ఫారెస్ట్ అధికారులు సుప్రీంకోర్టు ఆగ్రహానికి గురయ్యారని తెలిపారు. 'తెలంగాణ పోలీసుల్లో కొంతమంది రేవంత్‌రెడ్డి ప్రైవేట్ సైన్యం లాగా పనిచేస్తున్నారు. ఆ కొంతమందికి కూడా ఇదే హెచ్చరిక. మిమ్మల్ని కూడా వదిలిపెట్టం. మీ మీద కూడా సుప్రీంకోర్టుకు వెళ్తం. ఇష్టానుసారం అడ్డమైన కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలిపెట్టేది లేదు. ఉన్నతాధికారులు కొందరు కూడా రేవంత్ ముఠాలాగా, ఆయన ప్రైవేటు సైన్యంలా పనిచేస్తున్నారు. వారికి ఇదే మా హెచ్చరిక. తస్మాత్ జాగ్రత్త. మూటల వేట, పైసల వేట రేవంత్‌రెడ్డిది. బలి పశువులు అవుతున్నది అధికారులు. రేవంత్ ఉచ్చులోపడి చట్టాన్ని అతిక్రమిస్తే ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుంది' అని హెచ్చరించారు. 'ఫార్ములా ఈ రేసు విషయంలో నా మీద అడ్డమైన కేసులు పెడితే నేను అధికారులను బలి పశువులుగా చేయలేదు. విధానపరమైన నిర్ణయం నేనే తీసుకున్న, ఎలాంటి బాధ్యత అయినా నేనే తీసుకుంటా అని చెప్పిన. రాజకీయం అంటే ఇలా చేయాలి. మంచి జరిగితే నాది. చెడు జరిగితే అధికారులదే బాధ్యత అని బలి పశువులు చేయకూడదు' అని హితవుపలికారు.

ఆఫ్‌లైన్ వెనుక మర్మమేంది?

విడుదల అనంతరం అభివాదం చేస్తున్న హెచ్‌సీయూ విద్యార్థి రోహిత్

హెచ్‌సీయూ విద్యార్థి రోహిత్ విడుదల

16 రోజుల అనంతరం జైలు నుంచి బయటకు

ఘనస్వాగతం పలికిన తోటి విద్యార్థులు

కొండాపూర్, ఏప్రిల్ 17: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేసేందుకు సిద్ధమైన తరుణంలో.. తమ భూములు తమకేనంటూ పోరాటం చేసిన ఏబీవీపీ విద్యార్థి నాయకుడు రోహిత్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో 16రోజుల జైలు శిక్ష అనంతరం రోహిత్ గురువారం విడుదలయ్యారు. సంగారెడ్డి జైలు నుంచి విడుదలైన రోహిత్‌కు తోటి విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని, భూముల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. వర్సిటీ భూముల్లో చెట్లను నరకకుండా, భూములను లాక్కోకుండా ఎంతవరకైనా పోరాడుతామని తేల్చిచెప్పారు.

- కేంద్ర సాధికార కమిటీనే తప్పదోవ పట్టించాలనుకున్నరా?
- వాల్టా కింద అనుమతుల్లో అటవీశాఖ తీరుపై అనుమానాలు
- టీజీఐఐసీ జీవో లేఖపైనే అనుమతుల కథ నడిపిన అధికారులు
- ఇవన్నీ తప్పదోవ పట్టించే యత్నాలేనని నివేదికలో సీఈసీ సందేహం
- కంచ గచ్చిబౌలి భూముల్లో అడుగడుగునా అధికారుల తప్పిదాలు

వ్యక్తి/సంస్థ/కంపెనీ ఎవరైనా పట్టా భూమిలో గాని, ప్రభుత్వ, అసైన్డ్, లీజు భూముల్లోగాని కొత్త ప్రాజెక్టును ప్రారంభించే ముందు చెట్లను తొలగించాలనుకుంటే కచ్చితంగా ఆన్‌లైన్‌లో యాజమాన్య ధ్రువీకరణతో పాటు ఫారం 13-ఏ ద్వారా పూర్తి వివరాలను సమర్పించి అనుమతి తీసుకోవాలి. ఇన్‌స్పెక్షన్ ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్, పరిహారం కూడా ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. వివిధ హోదాల్లోని అటవీ శాఖ అధికారులు సైతం ఆన్‌లైన్‌లో తదుపరి దశల్లో పురోగతిని నమోదు చేయాలి.

- వాల్టా-2002కు సవరణ చేసి 2017లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 23 సారాంశమిది

టీజీఐఐసీ జోనల్ మేనేజర్ గత నెల 17న శేరిలింగంపల్లి తహసీల్దార్ ఇచ్చిన యాజమాన్య ధ్రువీకరణతో చెట్ల తొలగింపునకు గాను శంషాబాద్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి (ఎఫ్‌డీవో)కి ఫారం 13-ఏను జత చేసి లేఖ రాశారు. దాని ఆధారంగా తదుపరి ప్రక్రియలు నిర్వహించి అనుమతులు తీసుకున్నాం.

- హెచ్‌సీయూలో చెట్ల నరికివేతకు ముందు తీసుకున్న అనుమతి ప్రక్రియపై టీజీఐఐసీ-అటవీ శాఖ అధికారులు కేంద్ర సాధికార కమిటీ (సీఈసీ)కి ఇచ్చిన వివరాల సారాంశమిది. సీఈసీ నివేదికలోని 21వ పేరాగ్రాఫ్‌లో ఉన్న వివరాలివే.

6. The Applicant shall submit online "Certificate of Ownership of Tree/Forest Produce" proposed to be felled from the concerned Tahsildar in the **Annexure-IV** required under Rule 5(3) of A.P. Forest Produce (Transit) Rules, 1970, while applying for tree felling permission under TS-iPASS Common Application Form or forest department website. Certificate of Ownership of Tree/Forest Produce from Tahsildar is not required, if proposed trees are exempted under WALTA 2002 & WALTA Rules 2004 and amendments issued therein and under Telangana Forest Produce (Transit) Rules, 1970. On successful filing of online application along with required certificate/enclosures on TS-iPASS, an SMS alert will be sent to the concerned Forest Divisional Officer/District Forest Officer/ Designated Officer and simultaneously to the applicant as well.

జీవో-23లో కచ్చితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని ఉన్న పేరాగ్రాఫ్

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ ఉత్తర్వుల్లో అనుమతుల ప్రక్రియ అంతా కచ్చితంగా ఆన్‌లైన్‌లోనే ఉండాలని ప్రభుత్వమే స్పష్టంచేసింది. కానీ టీజీఐఐసీ, అటవీ శాఖ అధికారులు చెప్తున్న ప్రకారం వ్యవహారమంతా ఆఫ్‌లైన్ (మాన్యువల్‌గా)లో జరిగింది. అంటే జీవోను ఉల్లంఘించిమరీ చేపట్టినట్టు స్పష్టమవుతున్నది. పైకి చూసేందుకు కేవలం ఉల్లంఘనలానే కనిపిస్తున్నది. లోతుకు వెళ్తే అసలు చెట్ల నరికివేతకు ముందు 'అనుమతులు' అనే అంశాన్నే పట్టించుకోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనల పరంపరలో కాంగ్రెస్ ప్రభుత్వం దుందుడుకుగా వ్యవహరించి.. రాత్రికి రాత్రి బుల్డోజర్లతో విరుచుకుపడింది. మూడు రోజుల పాటు రేయింబవళ్లు పర్యావరణ విధ్వంసానికి పాల్పడింది. తీరా యావత్తు దేశంతో పాటు సుప్రీంకోర్టు సైతం ఉలిక్కిపడి ఇటువైపు చూడటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. దేశ అత్యున్నత న్యాయస్థానం రంగంలోకి దిగడంతో 'వాల్టా చట్టం కింద అనుమతులు' మాటున తప్పించుకునే ప్రయత్నాలు జరిగాయనే విమర్శలున్నాయి. అందులో భాగంగానే జీవో 23 అమల్లోకి వచ్చిన ప్పటి నుంచి ఇప్పటిదాకా ప్రభుత్వ, ప్రైవేటు కోణంలో కచ్చితంగా ఆన్‌లైన్‌లోనే సాగిన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ ఇప్పుడు మాత్రం ఆఫ్‌లైన్ చేశామనడమే అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నది. దీంతో అధికార యంత్రాంగం చివరికి కేంద్ర సాధికార కమిటీని సైతం తప్పుదోవ పట్టించిందా? అనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే కేంద్ర సాధికార కమిటీ సైతం తన నివేదికలో 'ఇవన్నీ తప్పుదోవ పట్టించే ప్రయత్నాలుగా ఉన్నాయి' అని పేర్కొనడం గమనార్హం.

> Such inconsistencies not only reflect a lack of transparency but also indicate a possible attempt to mislead authorities and circumvent legal scrutiny.
>
> **సీఈసీ నివేదికలో అనుమానాలకు బలాన్ని చేకూర్చేలా చేసిన వ్యాఖ్యలు**

అంతా ఆన్‌లైన్‌లో చేయాలన్న ఆదేశాలు

రాష్ట్రంలో వాల్టా-2002 సవరణతో 2017లో కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 23 తర్వాత వ్యక్తులు, సంస్థలు చివరకు ప్రభుత్వపరంగా నిర్మించే సాగునీటి, ఇతర ప్రాజెక్టుల కోసం చెట్ల తొలగింపు చేపడితే అనుమతులు, ఫీజు చెల్లింపుల ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే సాగుతున్నది. ఈ మేరకు గతంలో అనేకసార్లు ఆఫ్‌లైన్‌కు కొందరు అధికారులు ప్రయత్నం చేసినా అటవీ శాఖ ఉన్నతాధికారులు తమ సమీక్షల్లో కేవలం ఆన్‌లైన్‌లోనే చేయాలని, మాన్యువల్‌ను అంగీకరించొద్దనే ఆదేశాలూ జారీ చేసిన సందర్భాలున్నాయి. కానీ మొదటిసారిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో చెట్ల నరికివేతకు సంబంధించి మాత్రం ఆఫ్‌లైన్‌లో అనుమతుల ప్రక్రియ జరిగినట్టుగా అటవీ శాఖ అధికారులు చెప్తుండటం తీవ్ర అనుమానాలకు తావిస్తున్నది. కేంద్ర సాధికార కమిటీకి ఇచ్చిన నివేదికలో అటవీ శాఖనే దీన్ని వివరించింది. గత నెల 17న టీజీఐఐసీ జోనల్ మేనేజర్ 13-ఏ ఫారంతో పాటు మిన హాయింపు ఉన్న చెట్ల మదింపునకు శంషాబాద్ ఎఫ్‌డీవోకు దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు. గత నెల 20న డీఎఫ్‌వో ఆ లేఖను స్వీకరించారు. గత నెల 29న టీజీఐఐసీ ఇన్‌స్పెక్షన్ ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్, పరిహార ఫీజులను చెల్లించిందని తెలిపారు. మరుసటి రోజు అంటే గత నెల 30న చెట్ల నరికివేత చేపట్టారనేది అటవీ శాఖ అధికారుల వివరణ. ఆ తర్వాత ఈ నెల 3న (వివాదం జాతీయస్థాయిలో సంచలనమైన తర్వాత) శంషాబాద్ ఎఫ్ఆర్వో పరిశీలించగా మొత్తం 1524 చెట్లను నరికివేస్తే అందులో 125 మినహాయింపులేని చెట్లున్నాయని, మూడు జేసీబీలను సీజ్ చేశామని అటవీ శాఖ నివేదికలో చెప్పారు. వాస్తవానికి అధికారులు అనుమతి ఇచ్చే ముందు చెట్ల లెక్కింపు, వాటి ఎత్తు, సమగ్ర వివరాలతో పాటు నరికివేసిన తర్వాత కాండం చుట్టుకొలత వంటి వివరాలు నమోదు చేయాలి. కానీ బుల్డోజర్లతో చెట్ల మొదళ్లను సైతం పెకిలించినవే ఎక్కువ ఉన్నందున అధికారులు వాటిని అసలు అంచనా వేసే పరిస్థితి కూడా లేదని తెలిసింది. అందుకే కేంద్ర సాధికార కమిటీ ఈ అనుమతుల ప్రక్రియ, అటవీ శాఖ నివేదికపై అనుమానాలు వ్యక్తం చేయడంతో పాటు తీవ్ర ఆక్షేపణలు కూడా చేసింది.

- అటవీ శాఖ ఇచ్చిన నివేదికలో ఫారం 13-ఏలో చెట్ల రకాలు, ఎత్తు, చుట్టుకొలత వివరాలే లేవు.
- ఫారం-13ఏలో అసంపూర్తి వివరాలను పరిశీలిస్తే టీజీఐఐసీ,